REGD. NO. H 18

విడి ప్రతి 0–30 పై. 3–1–69 శుక్రవారం

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 41 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 1

'ఎవరెస్టు' సిమెంటు
రేకులు, పైపులు, గ్రోమోర్
అమోనియం ఫాస్ఫేటు, 28-28
యూరియా, ప్యారీకంపెనీ సూపరు
ఫాస్ఫేటు, పురుగుల మందులు
దొరకుచోటు:
పెద్దిశెట్టి సత్యనారాయణ
(కాల్ టెక్సు పెట్రోలుబంకు ఎదురుగ)
గూడూరు – నెల్లూరుజిల్లా.

4-1-69 తేది శనివారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
'EBIRAH'
పాతాళ మృగ రాకాసులు
మహాసముద్రాలను కల్లోలం చేసే
భీకరజంతువుల భయంకర
యుద్ధచిత్రం.
(సినిమాస్కోప్) (కలర్)



చంద్రమండల విజేతలు ఫ్రాంక్ బార్మెన్, జేమ్సులోవెల్, విలియంఆండర్స్

## పాతవాటిని పూర్తిచేయడానికితప్ప కొత్తపనులు తలపెట్టడానికే వీలులేని రాష్ట్ర నాల్గవ ప్రణాళిక

మా హైదరాబాదు విలేఖరి

ఎలాగైతేనేమి మూడు సంవత్సరాల నంతరమైనా సరే ప్రణాళికా సంఘంవారు నాల్గవ పంచవర్షప్రణాళికా ఖర్చు ఎంత వుండాలో నిశ్చయించారు. దేశంలో, రాష్ట్రాల్లో ఇందువల్ల అనిశ్చిత పరిస్థితి తొలగిపోయినమాట నిజమే కాని, ఇంతటితో మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు గట్టెక్కామనుకొనడానికి వీల్లేదు.

మనరాష్ట్రం కేవలం వ్యవసాయ ప్రదేశంగానే వుండిపోకుండా పారిశ్రామిక రంగాను, ఇతర రంగాల్లోను అభ్యున్నతి చెందాలంటే కనీసం రూ 700 కోట్లతో చతుర్థ ప్రణాళికను రూపొందించాలని రాష్ట్రప్రభుత్వం నియమించిన ఆర్థిక నిపుణులు, పరిపాలకులు ఇతర సలహాదార్లు నిర్ణయించారు. రూ 700 కోట్లు అంటే మూడవ ప్రణాళిక క్రింద మనం వెచ్చించిన రూ 360 కోట్లకు దాదాపు రెండింతలన్నమాట. కాని కేంద్రసహాయం అనుకున్నంత ఉండదేమోనని ప్రణాళికా సైజును రూ 620 కోట్లకు దించారు.

కాని కేంద్రసహాయం, రాష్ట్రప్రభుత్వాలు తమ స్వంతప్రయత్నంతో ఆర్జించగల అదనపు వనరులతో ముడిపడి వుంటుంది కనుక ఆంధ్రరాష్ట్రపు నాల్గవ ప్రణాళిక రూ 350 కోట్లకు మించకపోవచ్చునని తోస్తున్నది.

ఈ వారంలో ఢిల్లీలో జాతీయ అభివృద్ధిమండలి సమావేశం జరుగుతుంది. ఆ తరువాతగాని నాల్గవప్రణాళిక స్వరూప స్వభావం రూపకల్పన జరుగదు. ఇక రాష్ట్రప్రణాళికలకు అభివృద్ధి కార్యక్రమాలకు పూర్వంవలె ఉదారంగా కేంద్ర సహాయం లభ్యంకావడంకల్ల. ఈవిషయం రాష్ట్రప్రభుత్వాధినేతలకు తీరని ఆశాభంగాన్ని కలిగించింది.

క్రితం వారం రాష్ట్ర భూమితనఖా బ్యాంకు వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ బాగా కుదింపబడిన ప్రణాళికా

—కొరవ 6 వ పేజీలో

## నెల్లూరుమునిసిపాల్టీ దుబారా తీర్మానాలు

### ఛేర్మెను, కౌన్సిలర్లు వీధుల్లో తిరగడానికి ఒక వ్యానట!
### పట్టణ పొలిమేరల్లో సింహద్వారాలు నిర్మిస్తారట!

మా విలేఖరి

మున్సిపల్ స్పెషలాఫీసరు పోతూ పోతూ-అభివృద్ధిపనులు చేయించేందుకుగాను పురపాలకసంఘం ఖజానాలో రాగి దమ్మిడీఅయినా మిగల్చకుండాపోయారని యిప్పాట్లుగా, యిన్నాళ్లుగా అదేపనిగా ఆడిపోసుకుంటూ కాలంగడుపుతూ వచ్చారు నెల్లూరు మున్సిపల్ ఛేర్మెన్ వర్యులు. అవునుకాబోలు ననుకుంటూవుండినాంమనం. అమధ్య కౌన్సిలర్లు తమతమ వార్డుల్లో కలా నాలుగులైట్లు, రెండు కుళాయిలు పెట్టించమని ప్రాధేయపడితే డబ్బు లేదు అంటూ తొలగతోసుకుపోతుండినారు ఛేర్మెన్‌గారు. అవునుపాపం డబ్బులేక ఛేర్మెన్‌గారు నిజంగానే అవస్థపడుతున్నారు కాబోలనుకుంటూవచ్చాం.

అట్లాంటి ఛేర్మెన్-ఇప్పుడు పట్టణ వీధుల్లో సమయం వచ్చినప్పుడు చకచకా తిరగడానికి, వొక్క ఛేర్మెన్‌గారేకాకుండా కౌన్సిలర్లుకూడా, ముఖ్య అధికారులుకూడా 'మున్సిపల్ పనుల సత్వర తనిఖీ'కి వేగంగా తిరిగిరావడానికి యోగ్యంగా, అనువుగావుండేందుకు ఒక పుష్పకవిమానంవంటి వ్యానును మున్సిపాల్టీడబ్బుతో కొనుగోలుచేసేందుకు తన స్వహస్తంతో మొన్న పాతసంవత్సరం ఆఖరులో, 28 తేది, జరిగిన కౌన్సిల్ సమావేశంలో వొకతీర్మానం లిఖించారు.

ఈ వ్యాను కొనడానికి చూపబడిన సాకు చూడండి. 'హెల్త్ ప్రొపగాండా' (ఆరోగ్యప్రచారం) మరియు 'జాయింట్ ఇన్‌స్పెక్షను (సమష్టి తనిఖీ) కోసంగా మున్సిపల్ పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటుకట ఈ వ్యాను. ఇందుకోసమని అంటేనే కానీ ప్రభుత్వం వొప్పుకోదట. అందుకని ఆ సాకుచూపి వ్యానుకొంటేనే కానీ మనం తిరగడానికి వీలుండదట. చాల మున్సిపాల్టీల్లోకూడా యీ వ్యాన్లు వున్నాయట. అందుకని నెల్లూరు మున్సిపాల్టీకి వుంటే హుందాగా వుంటుందట. ఇవన్నీ సాక్షాత్తు ఛేర్మెన్ అన్నమాటలే సుమా! నావికావు. ఈ తీర్మానం ఛేర్మెన్ లిఖిస్తుంటే కామ్రేడ్ రామకోటయ్యగారు 'ఇదేం విడ్డూరమండీ' అని నామకార్థపుమాట అన్నారే కానీ, తన 'డిసెంట్' తెల్పలేదు. అవునుమరి కామ్రేడ్లయినంత మాత్రాన కార్లో తిరగాలనే వుబలాటం వుండదా!

మరో తీర్మానం చూడండి-మున్సిపల్ లిమిట్స్ ప్రారంభమయ్యే ప్రధానమైన రోడ్ల వద్ద (మద్రాసు-నెల్లూరు, విజయవాడ-నెల్లూరు) అలంకార ప్రాయంగా

—కొరవ 6 వ పేజీలో

For:

*Eswari*

(Silk Saries)

6 Yards in Border Colours
Arakku, Magenta & Violet.

*

RAYAVARAPU SANKARIAH & SONS,
(Cloth Merchants)
TRUNK ROAD — NELLORE.
(Tel: 138)

మినర్వా లాడ్జి
(అంగూర్ బాగ్)
లిబర్టీ టాకీస్ రోడ్,
హిమయత్‌నగర్,
హైదరాబాదు.

ఆధునిక సౌకర్యాలతో అందరికీ అందుబాటులో వుండే అందాల గదులు మీ కోసమే ఎదురు చూస్తున్నవి - రాజధాని నగరానికి వచ్చినపుడు ఒకసారి విచ్చేయండి.

★

ప్రొప్రయిటరు :
కె. రాజగోపాలరెడ్డి.

Phone : 38528.

## 42 ప్రాణాలను తీసిందెవరు?

# గ్రామసీమలలో ఈవిధంగా కార్చిచ్చుఅంటుకుంటుంటే దేశాన్నిఎవరూ కాపాడలేరు!

42 ప్రాణాలను (అందులో ముగ్గురే పెద్దవారైన మగవారు, 19 మంది స్త్రీలు, 20 మంది పసి బిడ్డలు) తీసిందెవరు? తూర్పు తంజావూర్‌లో జరిగిన ఇట్టి దురంతం ఎక్కడైనా జరగవచ్చును. ఇది కమ్యూనల్ రయిటింగ్ వంటిది. కమ్యూనిస్టు చర్యలద్వారా వైషమ్యం పెరిగిన కావున ఇటువంటి ఘోరకృత్యాలు జరగడంలో ఆశ్చర్యంలేదు. స్పర్థ, ద్వేషం వివరీతమైతే ఏదైనా జరుగుతుంది.

ఇప్పుడు దేశం మేల్కొనకపోతే 42 ప్రాణాలతో ఇదిపోదు; దేశంలో కోటాను

### వారం వారం

కోట్ల జీవనాలు దగ్ధమైపోగలవు. మన గ్రామసీమలలో ఈ విధంగా కార్చిచ్చు అంటుకుంటూ పోతే, ఈ దేశాన్ని ఎవరూ కాపాడలేరు.

కావున కర్తవ్యం? అజ్ఞాదుర్తై యిచ్చిన హామీ ప్రథమంగా తక్షణం అమలు కావలెను. దౌర్జన్యపరుడు ఎంత పలుకుబడి గలవాడైనా తప్పించుకపోలేడని రుజువు కావలెను. అదిచాలదు. దౌర్జన్యపు వాతావరణాన్ని సృటించి, పోషించే దుష్టశక్తులెంతటి ఆదరణీయమైన రాజకీయ నామధేయాలతో చెలరేగినాసరే, నిర్దాక్షిణ్యంగా వాటిని అణచవలెను.

మన కేంద్రప్రభుత్వం లేదా మరొక కాంగ్రెస్ ప్రభుత్వం 'పలుకుబడి'కి పలుకు



శ్రీ జి. వెంకటేశ్వర రావు

ఎం. ఎస్‌సి., పిహెచ్. డి.

మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ జి. సారంగపాణిగారి కుమారుడు శ్రీ జి.వెంకటేశ్వరరావు డిసెంబరు 27 తేది వున్నత విద్యకై అమెరికాకు పోయారు.

శ్రీ వెంకటేశ్వరరావు 1963 నుండి హైదరాబాదులోని రీజినల్ రిసర్చి లేబొరేటరీలో పనిచేసి, డాక్టరేట్ పొంది, అమెరికాలోని మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీకి పోస్టు డాక్టరల్ అసోసియేట్‌గా పోయారు.

శ్రీ వెంకటేశ్వరరావుకు మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

తుందని కాంగ్రెస్ విరోధులు ప్రచారం చేశారు. కేరళవంటి ప్రభుత్వం దుష్టశక్తులకు లొంగక తప్పదని రుజువైనది. మద్రాసులోని డి. యమ్. కె. ప్రభుత్వం అటు 'పలుకుబడికి' గానీ ఇటు 'దుష్టశక్తులకు' గానీ లొంగక పరిపాలించగలదని రుజువుచేసుకోగలదా? ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి బలపరచే స్వతంత్రపార్టీకి సైతం ఈ పరిస్థితి ఒక సవాల్‌గా పరిణమించినది.

* * *

తమిళనాట ఆ రూపంలో వ్యక్తమైన అవాంతరం మరొక రూపంలో ఆంధ్రావనిలో అవతరించి కొంతకాలమైంది. కేరళలో సరేసరి. ఐతే ఈ ఘోరాలు జరిపేవారి వెనుక వుండేదెవరయ్యా అంటే ఇండియా ప్రభుత్వం అని పుచ్చలపల్లి సుందరయ్యగారి అభిప్రాయం. ఐనప్పటికీ, యీ దుశ్చర్యలు జరిపేవారిపై కేంద్రప్రభుత్వం తలపెట్టిన శాసనావళిని ఆయన విరోధిస్తున్నారు, పైగా తీవ్రంగా ప్రతిఘటిస్తారటకూడా!

ఇక ఈ కారుణ్యమూర్తులపై నగ్జలైట్ గోపాలన్ వ్యాఖ్య (మార్క్సిస్టు గోపాలన్ వేరు) వినండి: "కేరళ ముఖ్యమంత్రి విప్లవవిరోధి. పరిపాలించేది కలయిక-లేని ప్రభుత్వం. ఒకరితో ఒకరు పోట్లాడుకోవడమే అందులో వుండేవారిపని. ప్రజలు విజృంభించి దీనిని పడగొడతారు. దేశంలో రావలసిన విప్లవానికి ప్రథమవిరోధి ఇ. యమ్. యస్.!"

మరి, పుల్పల్లి, తెల్లిచెర్రీ దురంతాలెవరు చేసినవి? వాటిమూలం ఎక్కడున్నది? ఈ ప్రశ్నలకు సమాధానంగా న. గోపాలన్ చెప్పింది వినండి: "ఆచర్యలు బుద్ధిహీనులైన విప్లవకారులవి."

బుద్ధి వికాసంగల విప్లవకారులెవరో? వారెక్కడవున్నారో? భారత దేశంలో వున్నారా?

అసలుకు నగ్జలైట్ చర్యలను సమర్థించేవారెవరు? అవి అమెరికన్ సి. ఐ. ఏ. లు చేయించారనే 'విప్లవకారులు' గూడా వున్నారు!

అందువలన, విప్లవానికి నగ్జలైట్ చర్యలకూ సంబంధంలేదని తేలింది – కనీసం పబ్లిక్‌గా (బహిరంగంగా)! కాగా, మార్క్సిస్టులు శాంతిమార్గాన విప్లవం సాధించడానికి సంకల్పించినారట. ఎదటివారు వీరిని హింసకు పురిగొల్పకుండావుంటే, వీరు ఎల్లప్పుడు శాంతియుతంగానే పోరాడుతారట.

మనదేశ పరిస్థితులలో వీరు హింసకు మొదట పూనుకోకపోతే ప్రభుత్వంగానీ భూ-ధన స్వాములుగానీ ప్రతిహింసకు రారు. వీరు హింసాకాండకు తలపెట్టినా త్వరగా కదలని ప్రభుత్వాల నడకను చూస్తూనేవున్నాం.

ఇంతకూ చెప్పవచ్చిందేమంటే, దౌర్జన్యం చేసేవారు రాజకీయవాదులుకారు కేవలం క్రిమినల్స్‌గా వారిని పరిగణించవలసిందని భావం. ఈ అభిప్రాయం ప్రజానముదాయంలో గట్టిపడవలెను. ఈ దోషులను శిక్షించడంలో ప్రభుత్వాలు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదు. ఏ రాష్ట్రప్రభుత్వమైనా అశ్రద్ధవహిస్తే కేంద్రం శ్రద్ధవహించవలెను. కేంద్రమే అశ్రద్ధవహిస్తే, ప్రజలే శ్రద్ధవహించి, శాంతియుతంగా దీక్ష చేయిస్తారు.

* * *

దేశంలోని పరిస్థితిని కనిపెట్టి వుండడమేగాక మనం మన పొరుగునవున్న పాక్ ప్రభుత్వపు ధోరణిని జాగ్రత్తగా పరిశీలించవలెను. ఆ ప్రాంతంలో అంతరంగికంగా విజృంభించిన తిరుగుబాటును కొల్పులతో అయూబ్ రాజ్యం ఎదుర్కొంటున్నది. ప్రజా ప్రజాస్వామికోద్యమం (పీపిల్స్ డెమొక్రటిక్ మువ్‌మెంట్) అయూబ్ హయాం అంతంగావలెనని బహిరంగా అంటున్నది. దినేదినే ఈ ఆందోళన అధికమవుతున్నది.

—తరువ 10 వ పేజీలో

## లోకవృత్తం

లోక సంచారి

- అంతరిక్ష పరిశోధనాకార్యక్రమాల్లో అమెరికా రష్యాలు కలిస్తే...
- అరబ్-ఇజ్రాయిల్ రంగాన ఉభయుల సామరస్యసంప్రతింపులు
- చైనా మళ్లీ బాంబు ప్రేల్చింది!

అపోలోయాత్రికులు అయుష్మంతులు, అదృష్టవంతులు. వారు భద్రంగా తిరిగి వస్తారని ఎవరూ అనుకోలేదు. ఏదైనా అవాంతరంవస్తే వారిని కాపాడడానికి రష్యన్ అంతరిక్షయాత్రా నిపుణులయిన సైంటిస్టులు పూనుకోవాలనికూడా ఒక హెచ్చరిక వచ్చింది. రష్యన్లు చేయలేని సాహసాన్ని అమెరికన్లు చేశారుగనక ఫలితం విజయవంతంగా వుంటుందని చెప్పడానికి వీలులేదని విమర్శకులన్నారు. కడకు విదేశాలకే విస్మయం కలిగించే పరిణామం జరిగింది.

ఇక రష్యన్లు చంద్రమండలంలో ఒక మానవుణ్ణి దించివచ్చే ప్రయత్నంచేస్తారా? అమెరికన్లతో ఆవిధంగా పోటీపడే యోచనలో వారులేరని ఒక వృత్తాంతం ద్వారా తెలుస్తున్నది.

ఈరోదసినౌకల విషయంలో రష్యన్లు-అమెరికన్లుకలిసి జాగ్రత్తగా ఆలోచించుకోవలసిన సమయం వచ్చింది. కోట్లరూపాయల వ్యయంతో అంతరిక్ష యాత్రలలో వీరు పోటీపడుతున్నారు. ఉభయులు సమానులైవారుగనక, ఉభయులు కలిసి ఇకమీద ముఖ్యావసరమైన అంతరిక్ష కార్యక్రమాలకు పూనుకుని కేవలం ప్రతిష్ఠకై చేసేవ్యయాన్ని తగ్గించుకోవచ్చును. ఉభయులు కలిస్తే అంతరిక్ష విజ్ఞానం పరిశోధనద్వారా మనకెక్కువగా లభ్యమవుతుంది.

* * *

మరొక రంగాన పాత్రకై రష్యన్లు అమెరికన్లతో సంప్రతింపులు చేస్తున్నట్లు వినికిడి. ఇజ్రాయిల్‌సీమకు యుద్ధ సాధ

—తరువ 10 వ పేజీలో




క్షేత్ర సందర్శనం

# గునుపాటివారి వ్యవసాయ సామ్రాజ్యం



రామచంద్రారెడ్డిగారి చెరకుతోటవద్ద రైతుల బృందం. (ఫోటో: ఎతిరాజ్)



రామచంద్రారెడ్డిగారికి 20 ఎకరాల కొబ్బరితోట వుంది. కొబ్బరి చెట్టంటే ఈరోజుల్లో కల్పవృక్షమే. పెట్టుబడి, శ్రమ ఏమీ లేకుండా బాగా కాపుయిచ్చే చెట్టు సంవత్సరానికి వందరూపాయలు ఆదాయం ఇస్తుంది. (ఫోటో: ఎతిరాజ్)

ఇతరజిల్లాల విషయం నాకు అంతగా తెలియదుకాని, నెల్లూరుజిల్లాకు సంబంధించినంతవరకు, వ్యవసాయం విప్లవాత్మక దశలోనే వుందని చెప్పవలసివస్తున్నది. అధికోత్పత్తిలో 'రేస్' అంటే ఏంపదగిన పోటీ ద్యోతకమవుతున్నది. భూదాహం కూడా అత్యధికంగా కనబడుతున్నది. వ్యవసాయ రంగానికి క్రొత్తక్రొత్తవాళ్లు వస్తున్నారు; చదువుకున్నవాళ్లు వస్తున్నారు;

మా కర్షక విలేఖరి


కడుపులో చల్లకదలకుండా, మెత్తటి పాన్పుపై నిర్వికారంగా పుండవలసిన వాళ్ళు, విలాసంగా కాలంగడపవలసినవారు సైతం వస్తున్నారు. పూరకే రావడంకాదు, ఎండ గాలి పోట్లు మనక, పొలంపట్టా వ్యవసాయాలు చేస్తున్నారు. ఇక కొత్తగా భూమికోసం తిరిగేవారిసంఖ్య అంతా ఇంతాకాదు; వందలు వేలమంది కార్లు, స్కూటర్లు వేసుకొని తిరుగుతున్నారు. ఈ తిరగడం డెల్టాలోకంటే, మెట్టతాలూకాల్లో ఎక్కువ. అదొక వేలంవెర్రివలెవుంది. ఈ సంచలనం ఒకటి రెండేళ్ళు యిట్లనేవుంటే, జిల్లాలో బీడుగా పడివుండేభూమి ఒక అంగుళం కూడా వుండబోదేమోనని పిస్తుంది. భూమిమీద అకస్మాత్తుగా ఇంత ఎక్కువ ఒత్తిడి వచ్చినందువల్లనే యీ రెండేళ్లలో ధరలుకూడా విపరీతంగా పెరిగిపోతున్నాయి. పనికిమాలిన చవటపర్రకూడా, కొస్తు దండగనుకునే నిరుపయోగమైన భూములుకూడా ఎకరా ఏడెనిమిది వందలకు పోయాయి!

అధికోత్పత్తినిచ్చే వరిరకాలు, ధాన్యానికున్న గిట్టుబాటుధర డెల్టాలో భూవిద్యుని, భూమిపరలను పెంచితే; కలలోకూడా వూహించనిచోట పాతాళగంగను పైకి తెచ్చిన కావాలి రమణారెడ్డిగారి 'పీట్స్' మెట్టభూమిజాను దావానలంవలె వ్యాపింపచేశాయి. అదీగాక పొగాకు సాగుకోసం ఉత్తరాదివారువచ్చి పడడంవల్లకూడా భూవ్యామోహం పెరిగిపోయింది. భూమి కొనడం విషయంలో యింకో ధోరణి స్పష్టంగా కనుపిస్తున్నది. ఎకరా వేలు వేలుపెట్టి కొనాలనే ధోరణి పోయింది. ఎంత నలిసుగా వీలైతే అంత నలిసుగా కొని, దాన్ని అభివృద్ధిపరచాలనే దృష్టే కనబడుతుంది. ఏమైతేనేమి దిక్కుమొక్కు లేకుండా పడివుండిన పొలాలన్నీ దివ్య క్షేత్రాలు కాబోతున్నాయి.


ఈ మధ్య ఒక న్యాయవాదమిత్రుడు టాక్సీకారేసుకొని జిల్లాలోని ఆ మూల నుండి ఈ మూలవరకు భూమికోసం తిరిగి వచ్చాడు. ఒక డాక్టరుగారు నెల్లూరుకు సమీపంలోనే ఒక చిన్న క్షేత్రాన్ని అభివృద్ధిపరచుకొని, సందుదొరికితే అక్కడకు పరుగుదీస్తుంటాడు. ఒక ఆడిటరుగారు 'హాబీ' గా కాకుండా, 'ఇన్‌టెన్సివ్' (Intensive) గానే వ్యవసాయం చేస్తున్నాడు; కొత్తకరుకుపోని ఎంబాసిడర్ కారులో ఒకరోజు కొబ్బరిపిల్లలు కూడా వేసుకొని పోతుండినాడు! జీవితమంతా వ్యాపారంలోగడిపిన ఒకవైశ్యుడు మెట్ట కొని మాగాణిపైరుపెట్టి ప్రయోగం చేస్తున్నాడు. సుఖంతప్ప కష్టంఎరుగని ఒక నవనాగరిక యువకుడు 'ఐ. ఆర్. 8 అన్నలు' వచ్చివున్నాయని తెలిసీతెలియకముందే విజయవాడకు హుటాహుటి ఎగిరిపోయి, పదిఎకరాలకు విత్తనాలు తెచ్చుకున్నాడట. గూడూరు మైకాప్రముఖులు ఇప్పుడు వ్యవసాయ ప్రముఖులైపోయివున్నారు. పాశ్చాత్యపక్కిలో వుండే శ్రీ అల్లారెడ్డి శ్యామసుందరరెడ్డి సేద్యంపట్ల ఎంతఆసక్తిని కలిగివున్నారంటే, మొన్న 15 తేది ఇందుకూరుపేట చెరకు సదస్సుకు హాజరై, చెరకునిపుణులు లక్ష్మీకాంతం వగైరాలను కొటకుతీసుకపోయి తనచెరకుతోట చూపెట్టి, వారిసలహాలను పొందడం సంభవించింది. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు ప్రవేశపెట్టాలని, యాంత్రీకరం చెయ్యాలని శ్యామయ్య అభిలాష. ఇప్పుడు చెరకు వేసివున్నాడు; దానినుండి బెల్లం తయారుచేయాలి. బెల్లం పెనము లు పొయ్యిమీద పెట్టడం, దించడం పెద్దపని. దానికి విద్యుత్ సహాయంతో ఏదైనా ప్రత్యేక ఏర్పాటుగావించి, ఖర్చును, కాలాన్ని తగ్గించాలని వారి ఆలోచన. ఈ విధంగానే ఎన్నో. ఇంకెంతమందో మైకా ముఖ్యులు వ్యవసాయంలో, కోళ్ళ పెంపకంలో ప్రవేశించి వున్నారు. దువ్వూరు బలరామరెడ్డిగారున్నారు. మనకెవ్వరికీ తెలియదుకాని, పెద్ద వ్యవసాయ నిపుణుంగా అనుభవం గడించాడు. నల్ల, జొన్న, మొక్కజొన్న వగైరా హైబ్రిడ్ విత్తనాల వుత్పత్తిలో సిద్ధహస్తుడైనాడు. ఇక చిరపరిచితులైన పాత వ్యవసాయ పండితులు ఎందరోవున్నారు. దేశానికి వుద్యోల భవిష్యత్తు వున్నదనడానికి దీన్ని సంకేతంగా తీసుకోవచ్చు.

ఇక చెప్పదలచుకున్న అసలు విషయానికొస్తా. వ్యవసాయంలో కొత్తగా తలమునకలుగా దిగినవారు శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి, వారిసోదరులు. వీళ్ళది వ్యవసాయ కుటుంబమే. సోదరుల్లో పెద్దవాడైన శ్రీ సుబ్బరామరెడ్డిది ఎప్పుడూ వ్యవసాయశాఖేఅయినా; తక్కినవారు ఇతరవృత్తులలో నిమగ్నులైవుండి, ఇప్పుడు భూమిమీద పడ్డవారే. కాంట్రాక్టు రంగంలో గునుపాటివాళ్లు, వాళ్ళ సంబంధీకులు ఒక సామ్రాజ్యాన్నే స్థాపించారు. ఇప్పుడు వ్యవసాయంలోనూ ఒక సామ్రాజ్యాన్ని స్థాపించారా అనిపిస్తుంది. డిసెంబరు 15 తేది చెరకు సదస్సుకు పోయిన సందర్భంలో రామచంద్రారెడ్డిగారి క్షేత్రం చూడడం తటస్థించింది. వరిపైరు చూస్తేనే హృదయం పల్లవిస్తుంది. ఇక పుష్టిగా ప్రత్యేకంగా, వేసిన వందలాది ఎకరాలు చదరంగావున్న రామచంద్రారెడ్డి పైరును చూచినప్పుడు పరవశించడంలో

—కొరప 8 వ పేజీలో



టక్కి హెడ్-9 మొలగొలుకు 170 ఎకరాలు వేసివున్నాడు శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి. 6 అడుగుల పొడవున, గాలి దూరనుకూడా సందులేనంత వొత్తుగావుంది పైరు. ఎకరాకు సరాసరిన 2 పుట్లు కావచ్చు. నేత్రపర్వంగావున్న ఆ పైరును వ్యవసాయికుల దండు చిరిత్యంగా చూస్తున్నది. (ఫోటో: ఎతిరాజ్)



రామచంద్రారెడ్డిగారు ఐ. ఆర్. 5 కాంపిల్‌కు కాబోలు 40 సెంట్లు వేశారు. చెప్పుకోతగినంత బాగలేకపోయినా ఎకరాకు 3 పుట్ల దామాషాన ఫలితం రావచ్చు. రైతులు, వ్యవసాయ శాఖాధికారులు ఐ. ఆర్. 5 పైరును చూస్తున్నారు. (ఫోటో: ఎతిరాజ్)



చేంపర్ల మడుగులంటే చేపల పెంపకంకూడా లాభదాయకమైన కాలక్షేపమే. గునుపాటి రామచంద్రారెడ్డిగారి పొలంలో ఒకమంచి మడుగుంది. ఆ మడుగులో రెండుమూడువేల చేపపిల్లలు తెచ్చివేశాడు. అవి పెరిగి పెద్దవయ్యాయి. ఇంకా అమ్మకానికి పెట్టినట్లులేదు. వ్యాపారదృష్టి వుందో లేదో మనకు తెలియదు. సుందరమైన ఆ మడుగుదృశ్యమే పై చిత్రం. (ఫోటో: ఎతిరాజ్)

